# ఆలేరులో భారీ వర్షం... నీట మునిగిన కాలనీలు

## పర్యటించిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





**ప్రజా దీవెన, ఆలేరు :** ఆలేరు పట్టణంలో నీట ముని గిన పలు ప్రాంతాలను గురువారం రాత్రి రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సందర్శించారు. ఆలేరు పట్టణంలోని రంగనాయకుల ఆలయం, బ్రహ్మం గారి ఆలయం, 11, 12 వ వార్డులో సమీపంలో ఉన్న బైరామ్ కుంట తెగిపోవటం ఇల్లు నీట మునిగిపోవటంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆ నీట మునిగిన ప్రాంతంలో సందర్శించారు. పలు ఇళ్లల్లో ఉన్న ప్రజలను మందలించి వారి పరిస్థితులను తెలుసుకున్నారు అధికారులు అందరినీ అప్రమంతం చేసి ప్రజలకు ఎలాంటి నష్టం కలగకుండా చూడాలని అవసరమైతే వారిని వేరే ఎత్తైన ప్రదేశాలకు తరలించాలని ఆదేశాలు ఇచ్చారు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు ఫోన్ చేసి వీరికి రెండు మూడు రోజులపాటు కావలసిన ఆహార పదార్థాలను అందజేయాలని తెలిపారు.. కొన్ని ప్రాంతాలలో నీళ్లు సులువుగా వెళ్లేందుకు జెసిబి సహాయంతో కాలువను తీయించారు, ఆలేరు పట్టణంలో ఇలాంటి సంఘటన జరగడం చాలా బాధాకరమన్నారు..

# ప్రభుత్వ స్కూళ్లలోనే నాణ్యమైన విద్య

## ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య




**ప్రజా దీవెన, యాదగిరిగుట్ట :** ప్రభుత్వ స్కూళ్లలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పేర్కొన్నారు. బొమ్మలరామారం మండలం తిమ్మాపురం గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్ ప్రహరీగోడ నిర్మాణానికి గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అత్యున్నత నైపుణ్యం, అనుభవం కలిగిన టీచర్లు ఉన్న ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థులకు క్వాలిటీ ఎడ్యుకేషన్ అందుతుందని తెలిపారు. ప్రభుత్వ స్కూళ్లతో పోల్చితే ఆ స్థాయి అనుభవం, విద్యార్హతలు లేని టీచర్లు ఉండే ప్రైవేట్ స్కూళ్లలో పిల్లలను చేర్పించి విద్యార్థుల భవిష్యత్తు ఆగం చేయొద్దని తల్లిదండ్రులకు సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ స్కూళ్లు ఆదరణ కోల్పోయాయని, తద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించాలంటే తల్లిదండ్రులు జంకుతున్నారని తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. ప్రభుత్వ స్కూళ్లపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నారని తెలిపారు. అందులో భాగంగానే స్కూళ్లలో మౌలిక సదు-పాయాల కల్పనపై ప్రభుత్వం స్పెషల్ ఫోకస్ పెట్టిందన్నారు. కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియంలో విద్యా బోధన అందించాలనే సంకల్పంతో.. ప్రభుత్వ స్కూళ్లలో పని చేసే టీచర్లకు ప్రభుత్వం ప్రత్యేక శిక్షణ ఇచ్చిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కృషి కారణంగా.. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్ స్కూళ్లకు ధీటుగా ఇంగ్లీష్ మీడియంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందుతోందని పేర్కొన్నారు. ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు చెప్పే మాయమాటలు నమ్మితే.. ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా విద్యార్థుల భవిష్యత్తు అంధకారంగా మారుతుందని పేరెంట్స్ ను హెచ్చరించారు. నాణ్యమైన విద్య, రుచికరమైన మధ్యాహ్న భోజనంతో పాటు సకల సదుపాయాలు ఉన్న ప్రభుత్వ స్కూళ్లలోనే తమ పిల్లలను చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొమ్మలరామారం మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ధనావత్ సునీత, స్కూల్ స్టాఫ్, అధికారులు తదితరులు ఉన్నారు.

# చోరీ కేసులో ఇద్దరికి 18 నెలల జైలు శిక్ష

ప్రజా దీవెన, నకిరేకల్: దొంగతనం కేసులో పార్థీ గ్యాంగ్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులకు 18 నెలల జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా విధిస్తూ గురువారం నకిరేకల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు తీర్పు వెల్లడించినట్లు కట్టంగూర్ ఎస్ఐ మునుగోటి రవీందర్ తెలిపారు. కట్టంగూర్ మండలం అయిటిపా ముల గ్రామానికి బెల్లి నర్సింహ్మా 2024 జూన్ 15వ తేదీ రాత్రి ఇం టిపైన నిద్రిస్తుండగా గుర్తు తెలి యని వ్యక్తులు ఇంటి తాళం పగు లగొట్టి లోనికి ప్రవేశించారు. అనం తరం బీరువాను ధ్వంసం చేసి బంగారు, వెండి వస్తువులను అపహ రించుకు పోయారు. దీంతో బాధి తుడు నర్సింహ్మా 2024 జూన్ 16న పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్ఐ నన్నెపంగ శ్రీను కేసు నమోదు చేశారు. చిట్యాల సీఐ నాగరాజు విచారణ చేపట్టి పార్థీ గ్యాంగ్ కు చెందిన అప్పపాండు రంగా పవార్, శుభమ న్ అశోక్ పవార్ ను పట్టుకుని రి మాండ్‌కు తరలించారు. పూర్తి సమాచారాన్ని కోర్టులో ఫైల్ చేశాడు. దీనిపై నకిరేకల్ మున్సిఫ్ కోర్టులో వాదనలు ముగియగా నేరస్థులకు తేలిన ఇద్దరికి 18 నెలల జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా విధిస్తూ న్యా యమూర్తి షేక్ ఆరీఫ్ తీర్పు వెలు వరించారు.

# భారీ వర్షానికి కుప్పకూలిన పాత కలెక్టరేట్ భవనం



**ప్రజా దీవెన, ఆదిలాబాద్:** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో గురువారం సాయంత్రం కురిసిన భారీ వర్షం కురిసింది. ఈ భారీ వర్షాలకు పాత కలెక్టరేట్ భవనం కుప్పకూలి పోయింది. పాత భవనంలో కలెక్టర్ కార్యాలయంలోని పలు శాఖలు పనిచేస్తున్నాయి. ట్రెజరీ కార్యా లయంలోని పాతబడిన పైకప్పు భారీ వర్షానికి ఒక్కసారిగా విరిగిపడింది. ట్రెజరీ కార్యాలయం ముందు విధు లు నిర్వహిస్తున్న ఇద్దరు పోలీసులు తృటిలో ఈ ప్రమాదం నుంచి బయ టపడ్డారు. కార్యాలయం ఆవరణ లోని ర్యాకులపై పైకప్పు పడడంతో అందులోని ఫైల్ సైతం ధ్వంసమయ్యాయి. జిల్లా పర్యటనలో ఉన్న ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులతో కలెక్టరేట్లో సమావే శానికి వచ్చే సమయానికి ముందు ఈ ప్రమాదం చోటుచేసుకుంది. సాయంత్రం సమయం కావడంతో కా ర్యాలయం సిబ్బంది, జనం ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

# రోడ్డు ప్రమాద మరణాలను నివారణకు హెల్మెట్, సీట్ బెల్టు కీలకం

## సుప్రీంకోర్టు రోడ్డు భద్రత కమిటీ చైర్మన్ జస్టిస్ అభయ్ మనోహర్

**ప్రజా దీవెన, హైదరాబాద్:** రాష్ట్రం లో రోడ్డు మరణాలను నివారించ డానికి కీలకమైన హెల్మెట్, సీట్ బె ల్టు ధరించడం ఎంతో ప్రాధాన్య మ ని సుప్రీంకోర్టు రోడ్డు భద్రత కమిటీ చైర్మన్ జస్టిస్ అభయ్ మనోహర్ తెలిపారు. సప్రే (రిటైర్డ్) పౌరులు హెల్మెట్లు, సీ ట్ బెల్టులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. హెల్మెట్ లేదా సీట్ బెల్టు ధరించడం అనే సాధారణ చర్య మిమ్మల్ని, మీ ప్రి యమైన వారిని రక్షించుకోవడానికి అత్యంత ప్రభావవంతమైన ఏకైక మార్గం. ఈ కీలకమైన మార్పును తీసుకురావాలని, వారి భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలంగాణ లోని ప్రతి రోడ్డు వినియోగదారుని మేము నేరుగా విజ్ఞప్తి చేస్తున్నామని ఆయన అన్నారు. పోలీసు శాఖ సమర్పించిన ప్రమాదాల డేటా ప్ర కారం, 2024లో తెలంగాణలో హెల్మెట్ ధరించకపోవడం వల్ల 3,137 మంది ప్రాణాలు కోల్పోగా, సీటు బెల్టులు ధరించకపోవడం వల్ల 482 మంది మరణించారు. ఈ గణాం కాల వెనుక ఒక వ్యక్తి జీవితం అ ర్థాంతరంగా ముగిసిపోయిందని, తప్పించుకోగలిగే నష్టంతో ఒక కుటుం బం నాశనమైందని స్పష్టంగా బాధా కరమైన జ్ఞాపకం. "2024 నుండి వచ్చిన ఈ గణాంకాలు ఒక కీలక మైన అంశాన్ని చెబుతున్నాయి. రహదారి భద్రత అనేది వ్యక్తిగత బాధ్యతకు సంబంధించిన విష యమని జస్టిస్ సప్రే పేర్కొన్నారు. హెల్మెట్, సీటు బెల్టు ధరించడం అనేది ప్రమాదాలలో గాయం లేదా మరణ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించే కీలకమైన భద్రతా చర్యలు అని ఆయన పేర్కొన్నారు. రెండు రోజుల పర్యటన కోసం రాష్ట్రానికి వచ్చిన జస్టిస్ సప్రే, హెల్మెట్, సీట్ బెల్ట్ యొక్క ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడంపై ప్రజలలో అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని కూడా ఆయన చెప్పారు. హెల్మెట్లు, సీట్ బెల్ట్‌లు రెండూ సరళమైనవి, ప్రాణాలను రక్షించే పరికరాలు, ఇవి ప్రమాదం జరిగినప్పుడు తీవ్రమైన గాయం లేదా మరణాన్ని నివారి స్తాయి. వాటిని ధరించడం వ్యక్తిగత బాధ్యత మాత్రమే కాదు, తరచుగా చట్టపరమైన బాధ్యత, మరియు అవి ప్రమాదం నుండి బయటపడే అవకాశాలను గణనీయంగా పెం చుతాయిని అన్నారు. స్థానిక పా ఠశాలలు, పోలీసు అధికారులు, వైద్యులు, అన్ని వర్గాల డ్రైవర్లతో సహా స్వచ్ఛంద సేవకుల ద్వారా రోడ్డు భద్రతపై అవగాహన కల్పిం చడంలో ప్రభుత్వం పాత్రను జస్టిస్ సప్రే గుర్తు చేశారు. రోడ్లపై గుంత లను వెంటనే పూడ్చాలి, లైసెన్స్, బీమా గడువు ముగియక ముందే వాహనదా రుల కు ఎలర్ట్ లు పంపాలి. జిల్లా రోడ్డు భద్రతా కమిటీ స మావేశాల ను నెలకోసారి నిర్వ హిం చాలని సూచించారు.

# యాదగిరిగుట్టలో గుట్టుచప్పుడు కాకుండా.. ఎన్ఆర్ఈజీఎస్ ఓపెన్ ఫోరం మీటింగ్

### ఓపెన్ ఏరియాలో కాకుండా ఓ గదిలో ఇంటర్నల్ గా సోషల్ ఆడిట్ మీటింగ్

### అవకతవకలు బయటపడతాయనే లోలోపలే మీటింగ్ జరిపారని ఆరోపణలు..?



**ప్రజా దీవెన, యాదగిరిగుట్ట :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామాల్లో జరిగే పనులు, అవకతవకలపై బహిరంగ ప్రదేశంలో ప్రజావేదికపై నిర్వహించాల్సిన ఓపెన్ ఫోరం మీటింగ్ ను అధికారులు ఓ గదిలో నాలుగు గోడల మధ్య గుట్టుచప్పుడు కాకుండా నిర్వహించిన ఘటన గురువారం యాదగిరిగుట్టలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న భూములు లేని వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం(ఎన్ఆర్ఈజీఎస్) కింద యాదగిరిగుట్ట మండలంలోని గ్రామాలలో జరిగిన పనులపై.. యాదగిరిగుట్టలోని ఎంపీడీవో కార్యాలయంలోని ఓ గదిలో సోషల్ ఆడిట్ నిర్వహించారు. ఈ సోషల్ ఆడిట్ అనేది బహిరంగ ప్రదేశంలో ప్రజావేదికపై ప్రజలు, ప్రజాప్రతినిధులు, మీడియా సమక్షంలో బహిరంగంగా జరగాల్సి ఉండగా.. ఎవరికీ సమాచారం ఇవ్వకుండా అధికారులు ఓ గదిలో గుట్టుచప్పుడు కాకుండా నిర్వహించారు. లోలోపలే గుట్టుచప్పుడుగా ఓపెన్ ఫోరం మీటింగ్ నిర్వహించడం పట్ల ప్రజలు, ప్రజా సంఘాలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఎన్ఆర్ఈజీఎస్ పనులపై ముందస్తు సమాచారంతో ఓపెన్ ఏరియాలో సోషల్ ఆడిట్ నిర్వహించే వారని, కానీ గురువారం నిర్వహించిన 15వ సోషల్ ఆడిట్ ప్రోగ్రాం ఇంటర్నల్ గా నిర్వహించడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఉపాధి హామీ పనుల్లో చోటు చేసుకున్న అవకతవకలు బయటపడుతాయనే భయంతోనే గుట్టుచప్పుడు కాకుండా ఓ గదిలో ఓపెన్ ఫోరం నిర్వహించారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిజంగా ఎలాంటి అవకతవకలు, అవినీతి జరగకపోతే.. సోషల్ ఆడిట్ గుట్టుచప్పుడుగా ఎందుకు నిర్వహించాల్సి వచ్చిందో అధికారులు సమాధానం చెప్పాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. వ్యవసాయ కూలీలకు దక్కాల్సిన ఫలాలను క్షేత్రస్థాయిలో ఫీల్డ్ అసిస్టెంట్లు, పైస్థాయిలో ఉన్నతాధికారులు కుమ్మక్కై పక్కదారి పట్టించి లబ్ధి పొందుతున్నారని తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు.

# యువతకు కౌన్సిలింగ్ నిర్వహించిన షీ టీం ఎస్ఐ




జిల్లా షీ టీం బృందాలు మహిళా బాలికల రక్షణలో భాగంగా ప్రతిరోజు రద్దీ ప్రాంతాలు మాల్స్ థియేటర్స్ కళాశాలలు బస్టాండ్ వద్ద నిఘా గస్తీ నిర్వహిస్తూన్నారు. అందులో భాగంగా గురువారం పట్టణంలో కొంతమంది యువతకు కోదాడ డివిజన్ షీ టీం ఎస్సై మల్లేశం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి అలవాటు కలిగి ఉండాలని మహిళల పట్ల, బాలికల పట్ల, విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించకూడదని సూచించారు. హెయిర్ స్టైల్ మన వ్యక్తిత్వాన్ని ప్రదర్శిస్తుందని తెలిపారు. పట్టణంలో బైకులపై అడ్డగోలుగా రైడ్స్ నిర్వహించవద్దని నిదానంగా వెళ్లాలని సూచించారు. మహిళా సంబంధిత కేసుల్లో ఇరుక్కుంటే భవిష్యత్తులో సమస్యలు వస్తాయని చదువులు, ఉద్యోగాలు, విదేశాలకు వెళ్ళడం సమస్యలు తలెత్తుతాయాని వారికి వివరించారు

# ఎంఎల్ఎస్ పాయింట్ గోదాం హ మాలీ సంఘం కార్యవర్గం ఎన్నిక





**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** నల్లగొండ మండల పౌర సరఫరాల శాఖ ఎంఎల్ఎస్ పాయింట్ గోదాం హమాలి సంఘం అధ్యక్షునిగా పెద్ద నాగరాజు గౌడ్ ఎన్నికయ్యారు. మంగళవారం జరిగిన సంఘం ఎన్నికల్లో ఆయన గెలుపొందగా గు రువారం సాయంత్రం గోదాంలో ఘ నంగా సన్మానించారు. నూతన అధ్యక్షునిగా ఎన్నికైన నాగరాజు గౌడ్ ను తోటి హమాలీలు శాలువా, పూ లదండలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేస్త్రి దొన కల్లు వెంకన్న, పెద్ది రాజు గౌడ్ , తంగిరాలగిరి, అనుములపురి కృష్ణయ్య, అన్వలపురి కృష్ణ య్య, ఎల్లప్ప, పందిరి బుచ్చయ్య, తాల్కా ధనుంజయ, ఎరుకల రా ములు, సల్వాది జానయ్య, సల్వా ది సైదు లు, కొప్పుల రమేష్, మా దం యాదయ్య, కొప్పు శీను, ధర్మీ, జానీ తదితరులు పాల్గొన్నారు.

